# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 22 అక్టోబర్ 2024

## అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

### ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

- ప్రజల ధన, మాన ప్రాణ రక్షణకై అహర్నిశలు కృషి చేస్తూ..
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి,
- అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.
- పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో స్మృతి పరేడ్ నిర్వహించి



మిగతా 4లో

## జిల్లాలో పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ

### :అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మిగతా 8లో

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

- అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు.
- అమరులైన పోలీస్ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది





మిగతా 5లో

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలి



మిగతా 8లో

## ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు జిల్లాలో గ్రామస్థాయి పర్యటన

- ఉద్యోగి జీవితానికి ఎంతగానో ఉపయోగం
- జిల్లాలో 08 రోజుల పర్యటకు విచ్చేసిన ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు జిల్లాలో గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో 08 రోజుల పర్యటకు విచ్చేసిన ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందంతో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు మొదటి ఐదు రోజులు గ్రామస్థాయి పర్యటన చివరి మూడు రోజులు అర్బన్ ఏరియాలలో 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు పర్యటిస్తారన్నారు మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కుచ్చారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలో అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలో డి ధర్మారం

మిగతా 8లో

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



బెజ్జంకి,నారాయన్యాన్: మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బింగి స్వామి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సాన–భూతి తెలిపారు. ఈ పరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్,నాయకులు సంతోష్ శ్రీనివాస్,పోచయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**- రైతు భరోసా అందించి రైతులను ఆదుకోవాలి - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య**




కొండపాక మేజర్ న్యూస్.... రైతులు పండించిన పంటను కొనడానికి ప్రభుత్వం వెంటనే దానం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులకు రైతు భరోసా వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని సిరిసిల్ల గ్రామంలో మూడవ మహాసభలను ఏర్పాటు చేసి వారు మాట్లాడారు మహాసభకు గుమ్మడిదల లింగయ్య అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా బాల నరసయ్య హాజరై మాట్లాడారు తెలంగాణలో ఉన్న కోటి 53 వేల ఎకరాలు సాగు చేసినప్పటికీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వలేక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు వెంటనే రైతు భరోసా అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఖరీఫ్ సీజన్ సంబంధించి వర్షాకాలంలో రైతులు పండించిన పంటలు తక్షణ కొనుగోలు చేయాలని వారి తెలిపారు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యము తీసుకోవాలని వారికి సకాలంలో అట్టి డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు మండలంలోని వివిధ గ్రామాలకు కాలువలో పనులు చేపట్టి రిజర్వాయర్ ద్వారా చెరువులు కుంటలు నింపాలని వారి డిమాండ్ చేశారు కాలయాపన చేయకుండా వెంటనే పనులు ప్రారంభించి సాగునీరు అందియాలని వారు తెలిపారు అనేక గ్రామాల్లో రోడ్లు వేయకపోవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు డిమాండ్ చేశారు గ్రామాలలో ప్రభుత్వ భూములను గ్రామ కంఠం భూములు కబ్జాలకు గురవుతున్న వాటిని వెంటనే సర్వే చేసి ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు ఈ మహాసభలో సిపిఎం నూతన కార్యదర్శిగా ప్రభాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు నాయకులు లింగయ్య ఎల్లయ్య కిష్టయ్య నవీన్ రవి మల్లేశం కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## జోనల్ స్థాయి క్రీడలకు బం దా రం పాఠశాల విద్యార్థులు ఎంపిక



కొండపాక మేజర్ న్యూస్.... జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కొండపాక మండలం బం దా రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఏడుగురు విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం తెలిపారు సిద్దిపేట జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో అండర్ 17 లో ద్వితీయ స్థానం పొందవ అండర్ 14 లో బాలికల వాలీబాల్ క్రీడల్లో జిల్లా తృతీయ స్థానం పొందారు వారిని ప్రధానోపాధ్యాయులు రామచంద్రం ఉపాధ్యాయ బృందం వారిని అభినందించి బహుమతులు అందజేశారు బాలురు నలుగురు బాలికలు ముగ్గురు జోనల్ క్రీడా పోటీలకు ఎంపిక అవడం పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ విద్యుత్ తో పాటు క్రీడలలో కూడా రాణించాలని విద్యార్థులు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల నిమ్మ వెంకటరెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన

**- జిన్నారం, జంగంపేట గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించాలని నాయకుల డిమాండ్ - తాసిల్దార్ బిక్షపతికి వినతి పత్రం అందజేత**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని జంగంపేట జిన్నారం గ్రామాలకు చెందిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బాధిత రైతులు రెవెన్యూ అధికారి బిక్షపతికీ వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నెంబర్ 1001, 376 లలో రైతుల భూములను హెచ్ఎండిఏ కు కేటాయించి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రైతులకు నష్టపరిహారం అందలేదని కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నిర్వాసిత రైతులకు ఒక ఎకరాకు 600 గజాల స్థలాన్ని కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ భూములను తిరిగి ఇచ్చేయాలని నాయకులు రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నాయకులు మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రెండు గ్రామాలకు చెందిన బాధిత రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై స్వామియే శరణమయ్యప్ప డప్పు లతో స్వాగతం



కొండపాక మేజర్ న్యూస్....రాజీవ్ రహదారిపై సోమవారం స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోష మార్మోగింది సిద్దిపేట నుంచి శబరిమల వరకు ప్రారంభించిన మహా పాదయాత్ర సోమవారం రెండో రోజు కొండపాక మండలం రాజీవ్ రహదారి పైన ఉన్న హనుమాన్ టెంపుల్ మీదుగా సాగింది మెదక్ ఇంజనీరింగ్ కళాశాల ముందు భక్తులు డప్పు చప్పులతో అయ్యప్ప స్వాములకు ఘనంగా స్వాగతం పలికారు అయ్యప్ప స్వాములు పాటలు భజనలు ముత్యాలతో నృత్యాలతో తమ ఆనందం వ్యక్తం చేశారు హనుమాన్ గుడి వద్ద భిక్ష ఏర్పాటు చేసి స్వాములకు భిక్షను అందించారు ఈ సందర్భంగా సిద్దిపేట వ్యాపారి ఇల్లందుల చందు స్వామి అయ్యప్ప స్వాములను సన్మానించి 41 రోజులకు సరిపడా మొక్కజొన్న చిప్స్, బఠానీలను , వంట సామాగ్రిని అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. గురుస్వాములు నాగరాజు , మధుసూదన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కన్నె స్వామి ఆరుట్ల యాదవ రెడ్డి లతోపాటు జగిత్యాల , కరీంనగర్, సిరిసిల్ల, హుస్నాబాద్ ప్రాంతాలకు చెందిన 120 మంది అయ్యప్ప స్వాములు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో రెండు సంవత్సరాల నుంచి మహా పాదయాత్రలో పాల్గొన్నవారు , ఈ సంవత్సరం కొత్తగా చేసిన స్వాములు సైతం పాల్గొంటున్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

**- డ్రైనేజీ అస్తవ్యస్తం ఎక్కడి చెత్త అక్కడనే - జిల్లా పంచాయతీ అధికారులకు చెప్పిన ఫలితం శూన్యం - నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న గ్రామస్థాయి పంచాయతీ అధికారులు.**

కొండాపూర్ మేజర్ న్యూస్ : ఓ వైపు జిల్లా కలెక్టర్ పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండల అధికారులు కూడా గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల పరిధిలోని జిల్లాస్థాయి అధికారులు పర్యటించి





సమస్యలు పరిష్కరించాలని చెప్పినా నిధులు లేవని చేతులెత్తేస్తున్న గ్రామస్థాయి అధికారులు. అలాగే మల్కాపూర్, మన్నాన్పల్లి, ముని దేవునిపల్లి, అనంతసాగర్, మారేపల్లి తదితర గ్రామాలలో పారిశుధ్యం పడకేసినట్లు కనిపిస్తుంది. మురికి కాలువలో చెత్త పేరుకుపోయి రోడ్లపైకి మురికి నీరు రావడంతో గ్రామస్తులు అనారోగ్యానికి గురై హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారు. మల్కాపూర్ గ్రామంలో ఇళ్ల మధ్యలో పెంట కుప్పలు ఉండడంతో గ్రామాల ప్రజలకు టైఫాయిడ్ డెంగ్యూ, వంటి జరాలతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గుంతపల్లి గ్రామంలో జిల్లా స్థాయి అధికారులు పర్యటించిన ఫలితం శూన్యంగా మారడం విచిత్రంగా కనిపిస్తుంది. మారేపల్లి గ్రామంలో నీటి సమస్య ఉందని రెండు నెలల నుండి సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఫోన్ చేస్తే కొందరు ఎత్తి మరికొందరు ఎత్తకుండా ఏదో ఒక సాకు చెప్పి పక్కకు తప్పుకుంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులతో పాటు గ్రామపంచాయతీ అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా సోమవారం రోజున చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగఫలం అనుభవిస్తున్నామని ఎంతోమంది వారి ప్రాణాలు ఫణంగా పెట్టి శాంతి భద్రతలు సంఘవిద్రోవశక్తుల నుండి దేశాన్ని కాపాడడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో పాటు అభివృద్ధి కూడా ఉంటుందని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ వారిని స్మరిస్తూ ఉండాలని వారు చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. మరియు పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నివాళులర్పించారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ప్రజలు అండగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం కృషి



రేగోడు సూర్య-మేజర్ న్యూస్: రైతు సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని వాట్ పల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి.. తాము పార్టీకి అందించిన సేవలను గుర్తించి తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను అప్పగిస్తూ జీవో విడుదల చేసినా మంత్రి దామోదర రాజనర్సింహకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..ప్రజల ధన, మాన ప్రాణ రక్షణకై అహర్నిశలు కృషి చేస్తూ.. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి, అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారి పై దొంగ దాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి



సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. జిల్లా ఎస్పీ తెలిపారు.

ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేది, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగింది. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారు. ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం సోమవారం స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (214) మంది వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఒక్కరున్నారని అన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు వివిధ సంఘటనలలో నక్సల్స్ మరియు సంఘవిద్రోహ శక్తుల దుశ్చర్యలకు బలి అయ్యారన్నారు. ఇందులో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన జంగయ్య , సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎల్లయ్య , జిన్నారం పోలీస్ స్టేషన్ కు చెందిన సత్యనారాయణ , కంగ్టి పోలీస్ స్టేషన్ కు చెందిన సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించి వీరమరణం పొందారని, వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



మాట్లాడుతూ.. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉ ండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గడిచిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడంలో పోలీసుల పాత్ర కీలకం అన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ముందంజలో ఉందని, పోలీసుల సేవలను కొనియాడారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉ ద్యేశించి మాట్లాడుతూ.. వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. అనంతరం పోలీస్ అమరుల కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ "జాతీయ ఐక్యత దినోత్సవం" వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, పటాన్ చెర్ డియస్పి రవీందర్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్, పరేడ్ కమాండర్ డానియెల్. మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై నివాళ్ళులు అర్పించారు.

### మెదక్ జిల్లా పాత్రికేయ మిత్రులకు

## ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మీడియా ఆహ్వానం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10.15ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ వారు జర్నలిస్టుల కోసం మీడియా వర్క్షాప్.వర్తలాప్' నిర్వహిస్తోంది.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ వారు పాత్రికేయుల కోసం పేర్లు నమోదు కోసం లింక్ ఏర్పాటు చేయడం జరిగింది వర్క్ షాప్ కు హాజరయ్యే పాత్రికేయ మిత్రులు పేర్లు నమోదు చేసుకోగలరు.ముఖ్య అతిథులు: రఘునందన్ రావు, మెదక్ లోక్సభ నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు, రాహుల్ రాజ్ ఐఏఎస్ .కలెక్టర్%ఒ% జిల్లా మేజిస్ట్రేట్. హాజరు కానున్నారు. ఈ వర్క్ షాప్ సందర్భంగా పాత్రికేయ మిత్రులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.మెదక్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా మిత్రులు ఆహ్వానితులందరూ దయచేసి ఉదయం 10 గంటలకు వెంటనే వేదిక వద్దకు చేరుకోండి.

## పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్ : పండించిన ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం తో పాటు, నారాయణరావుపేట మండల కేంద్రంలో ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయా శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది, గోపులాపూర్, జక్కాపూర్, బంజరుపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలలో సంబంధిత అధికారులు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వడ్లను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు ఇబ్బందులు కలగకుండా లైటింగ్ ఏర్పాటుతోపాటు, బారుదాని తదితర సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పొలాల వద్ద వడ్లను ఆరబెట్టుకుని తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ఎంపీడీవో శ్రీరాములు, ఏపీఎంలు విజయ నిర్మల, చంద్రం, ఏవో పరశురాం రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లూరి కనకయ్య గౌడ్, నాయకులు గొడుగు రవి, కుంచం శ్రీనివాస్ యాదవ్,మురళి, తిరుపతి రెడ్డి, సీసీలు సంధ్య, హేమలత, సిఏలు, వివో లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను బోధించలేము: నీలకంఠ



పటాన్ చెరు మేజర్ న్యూస్...నిజమైన సృజనాత్మకత లోపల నుంచి వస్తుందని, అది బోధించలేనిదని రెండు జాతీయ, ఐదు నంది అవార్డులను గెలుచుకున్న ప్రఖ్యాత చిత్ర దర్శకుడు నీలకంఠ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లో 'షూటింగ్ నీలకంఠ' పేరిట సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో తన అంతర్దృష్టిని పంచుకున్నారు. బహుముఖ ప్రజ్ఞ, వినూత్నమైన కథలు, సినిమాల్లో మార్పులేనితనం ప్రాముఖ్యతలను వివరిస్తూ, 'ఒక్కొక్కటీ మూడు లేదా నాలుగు కళా ప్రక్రియల కలయికతో నేను విభిన్న రకాల చిత్రాలను చేశాను. ప్రయోగాలు చేస్తూ ఉండండి, అది మీ మనస్సును చురుకుగా, సజీవంగా ఉంచుతుంది. మీరు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని ఉత్పత్తి చేస్తున్నారని నిర్ధారించుకోవడానికి తాజా ఆలోచనలతో విభిన్న మార్గాలను అనుసరించండి' అని ఉద్బోధించారు. సినిమాపై తన తొలి ఆసక్తిని గుర్తుచేసుకుంటూ నీలకంఠ, తన ప్రయాణం 13, 14 ఏళ్ల చిన్న ప్రాయంలోనే ప్రారంభమైం దన్నారు. ప్రముఖ దర్శకుడు బాపు దర్శకత్వం వహించిన 'బుద్ధిమంతుడు' చూసిన తర్వాత, కెమెరా వెనుక మాయాజాలం జరిగేలా ఎవరో ఉన్నారని తాను గ్రహించానని చెప్పారు. ఈ ఆవిష్కరణ తనలో సినిమా పట్ల ఉత్సుకత, అభిరుచిని పెంచిందని, విజయవాడలోని లీలామహల్, నవరంగ్ టాకీస్-లు తన 'నేర్చుకునే దేవాలయాలు'గా ఆయన అభివర్ణించారు. ఫిలిం స్కూల్స్ సినిమాతీసే మెళకువలను బోధిస్తాయే తప్ప సృజనాత్మకతను కాదని స్పష్టీకరించారు. చలన చిత్రాలను గమనించడం, వాటి సూక్ష్మ నైపుణ్యాలను మెచ్చుకోవడం, ఆ పాఠాలను అంతర్గతీకరించడం ద్వారా తనకు సినీ జ్ఞానం, ప్రేరణ వచ్చాయని చెప్పారు. సినీ రచయితగా తన ప్రస్థానం అనుకోకుండా ఆరంభమైందని చెబుతూ, యువ సృజనాత్మకులకు అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని నీలకంఠ సూచించారు. ఊహించని సవాళ్లను స్వీకరించి, తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో పట్టుదలతో ఉండడం వల్లే తనకు జాతీయ అవార్డులు లభించాయన్నారు. నటులు, దర్శకుల పాత్ర గురించి చెబుతూ, ఇద్దరి మధ్య పరస్పర అవగాహన అతి ముఖ్యమని నీలకంఠ స్పష్టీకరించారు. 'దర్శకుడు నటుడిని నిజంగా అర్థం చేసుకోవడానికి, పాత్రను రూపొందించడానికి మార్గనిర్దేశం చేయాలి. నటుడు దర్శకుడి దృష్టిని పట్టుకోకపోతే, అది వారి ఇష్టం. దాన్ని దర్శకుడు బయటకు తీసుకురావాలి' అన్నారు. పాటలను చొప్పించడం కాకుండా, నిజమైన భావోద్వేగంతో కథనాన్ని మెరుగుపరస్తున్నంత కాలం పాటల పట్ల ఆయన మక్కువను ప్రదర్శించారు. చిత్ర నిర్మాణంలో కనులకింపుగా తీసే (విజువలైజేషన్) ప్రభావం గురించి, సరైన లొకేషన్ దర్శకుని దృష్టిని ఎలా ఖచ్చితంగా వ్యక్తపరుస్తుందని అనే దాని గురించి కూడా నీలకంఠ వివరించారు. తాను తీసిన చిత్రాలలో విరోధి తన మదిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ



చలన చిత్రాలను అందరికీ చేరువ చేస్తున్న ఓటీటీ వేదికను ఆయన ప్రశంసిస్తూ, మారుతున్న చలనచిత్ర అభిరుచికి అది నిదర్శనమన్నారు. సినిమాలపై విమర్శకులు అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పులేదు కానీ, అది ఫలానా వీక్షకులను ఆకట్టుకోలేకపోయిందంటూ, వారిని ఏ, బీ, సీ కేటగిరీలు వర్గీకరించి చెప్పడం తగదంటూ అసహనం వెలిబుచ్చారు. నేపథ్య సంగీతం సన్నివేశాలను అధిగమించకుండా, సమపాళ్లలో ఉండాలని, అది చిత్రం యొక్క భావోద్వేగ ప్రభావాన్ని మరింత పెంచుతుందని చెప్పారు. బలగం లాంటి కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలలో లోతు, ఔచిత్యం ఉన్నాయని ప్రశంసించారు.నీలకంఠ, ఆయన పనితీరును పరిచయం చేస్తూ నిర్వాహకులు, పరిమాణం కంటే నాణ్యతను విశ్వసించే ఒక అద్భుతమైన చిత్ర నిర్మాతగా అభివర్ణించారు. షో, మిస్సమ్మతో సహా ఆయన సినిమాలు బలమైన పాత్రలు, అర్థవంతమైన కథలు, వినోదం, ఆత్మపరిశీలన మధ్య సమతుల్యతను సాధించడంలో ఆయన ప్రతిభను ప్రదర్శిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంకట సుబ్బు పేటేటి సమన్వయం చేయగా, డాక్టర్ సుష్మ వందన సమ-ర్పణతో ముగిసింది.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి

**- అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు. - అమరులైన పోలీస్ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పెరేడ్ గ్రౌండ్లో పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అడిషనల్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, రామ్ చందర్రావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, జిల్లా పోలీసు అధికారులు, అమరుల పోలీస్ కుటుంబ సభ్యులతో అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్ ఆర్ఎస్ఐలు సాయిప్రసాద్ బాలకృష్ణ ఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్



అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరఫున ఎప్పుడు అండగా నిలుస్తామని తెలిపారు. 21 అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినారని , అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినవోత్సవముగా జరుపుకోవడం ఆ పవిత్ర స్థలం నుండి ప్రారంభమైనదని అన్నారు. పోలీసులు విపత్కర, క్లిష్ట పరిస్థితులలో వారి ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యం అందుకు పోలీసు పాత్ర సమాజానికి ముఖ్యమని తెలియజేశారు .ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ గురించి నిరంతరం కృషి చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే అవసరం ఎంతైనావుందన్నారు.భారతదేశ రక్షణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్న పోలీసులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు .పోలీసులు త్యాగాలకు సైతం భయపడకుండా కార్యసాధనలో వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (214) మంది వీరమరణం పొందినారని చెప్పారు.వీరమ-రణం పొందిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలుపుచున్నామని అన్నారు. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను అందజేయడం మరియు కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి వారి సాధక బాధకాలు తెలుసుకొని చిరు కానుకలు అందజేశారు. ప్రభుత్వం తరఫున వస్తున్నా సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అమర పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పోలీస్ అమరవీరుల దినోత్సవాల సందర్భంగా త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే



విధంగా ప్రముఖ దిన పత్రికలలో ప్రకటనలు, బ్యానర్లు మరియు కమిషనరేట్ నందు, పోలీసు స్టేషన్ లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమము, వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు, తదితర కార్యక్రమాలు ఈ నెల 31 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సఖి, షీటీమ్, భరోసా, సెంటర్ల ద్వారా మహిళలకు, చిన్నారులకు ఎన్నో రకాల సేవలు అందించబడుతున్నాయన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ, పోలీసింగ్ ద్వారా ప్రజలకు చేరువై సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తున్నందుకు వారికి మరియు వారి సిబ్బందికి కలెక్టరు అభినందనలు తెలియజేశారు.

అమరులైన పోలీసుల త్యాగాలే అనుభవిస్తున్న శాంతి యుత సమాజంసి పి అనురాధ

జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన 1 యాదగిరి సి.ఐ. ( రామవరం హుస్నాబాద్), 2 జాన్ విల్సన్, యస్ఐ (రామవరం, హుస్నాబాద్), 3 రాజగోపాలచారి, యస్ఐ (దౌల్తాబాద్), 4 చంద్రయ్య, హెచ్.సి. 156, (దౌల్తాబాద్), 5 రాంమూర్తి, పిసి 2173, కొండాపూర్ మద్దూర్, 6 ప్రకాష్ సింగ్, పిసి, 956, సింగరాయికొండ, కోహెడ, జిల్లా పోలీస్ యంత్రాంగం తరఫున సి పి అనురాధ ఘనంగా శ్రద్ధాంజలి ఘటి0చారు. విధి నిర్వహణలో భాగంగా అమరులైన ఎందరో పోలీస్ కుటుంబాల త్యాగాల ఫలితమే అనుభవిస్తున్న ఈ శాంతియుత సమాజమని పేర్కొన్నారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. దేశవ్యాప్తంగా పోలీసు అధికారులు , సిబ్బంది తమ విధులను నిర్వహించే క్రమంలో ప్రాణాలను అర్పించిన అమరవీరులను గౌరవంగా స్మరించేందుకు ఈ రోజు అంకితమని చెప్పారు.దేశ ప్రజల సురక్షిత జీవితాల కోసం తమ జీవితాలను పణంగా పెడతారు. పోలీసు అమరవీరులు, ప్రజల భద్రత కోసం, శాంతి కోసం తమ ప్రాణాలను అర్పించిన ఘనత గల వ్యక్తులు. ఈ అమరవీరులు మనందరికీ స్ఫూర్తిగా నిలుస్తారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. మీ త్యాగం చిరస్మరణీయం, అమరులైన పోలీస్ సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు మా వందనం ,ధన్యవాదాలు తెలియజేశారు. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను అందజేయడం, కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు . 2024 సంవత్సరంలో విధినిర్వహణలో మరణించి అమ-రులైన 214 మంది అధికారుల సిబ్బంది పేర్లు అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, రామచందర్రావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్బీ సిసిఎస్ ఎసిపి అంజయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ సీఐ శ్రీను, చేర్యాల సీఐ శ్రీను, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు, రమేష్, జానకిరామ్ రెడ్డి, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఏఓ యాదమ్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, పూర్ణ చందర్, విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, మరియు జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ ను సందర్శించిన...,.జిల్లా కలెక్టర్.....ఏం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా భౌగోళిక పరిస్థితులు ,బార్డర్ పోలీస్ స్టేషన్లు జిల్లాలో ఎన్ని పోలీస్ స్టేషన్లు ఉన్నాయి ,శాంతి భద్రతలు దబీచర్చించుకున్నారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలో ఉన్న కమాండ్

**మొక్కను అందజేసి స్వాగతం పలికిన.....సిపి అనురాధ**

కంట్రోల్ రూమ్, ఐటీ సెల్, స్పెషల్ బ్రాంచ్ ఆఫీస్, సైబర్ పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సిసిఆర్బి ఆఫీస్ ఆఫీస్ ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, గ్రీవెన్స్ ఆల్, వీడియో కాన్ఫరెన్స్ హాల్, సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనరేట్ పచ్చదనము పరిశుభ్రతతో చాలా ఆహ్లాదకరంగా ఉన్నదని అన్నారు.కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకునే అవకాశం జిపిఎస్ సిస్టం ఉందన్నారు. నూతన టెక్నాలజీఉపయోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.

## గౌరమ్మ పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్'లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళలు పున్నమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గౌరమ్మ పూజలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ...మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచార సంప్రదాయాలను పాటించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం కాలనీ మహిళలు కౌన్సిలర్ చంద్రారెడ్డి'ని, స్థానిక నాయకులు పి.కరుణాకర్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి, స్థానికులు శేఖర్, రవితేజ, ముత్యాలు, విజయ, రాజేశ్వరి, తేజమ్మ, ఇందిర, అమ్ములు, తులసమ్మ, పద్మ, శ్రీలత, కవిత, ఇందు, కుమారి, వజ్రం, జ్యోతి, అనురాధ, నాగలక్ష్మి, వాసు, జైరాం, సాయి, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాత కన్నీరు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : పంట చేతికి అందిన సమయంలో అకాల వర్షాల వల్ల అన్నదాత కన్నీరు మున్నీరు పెడుతున్నారు. వరి, పత్తి,మొక్కజొన్న పంటలు కోతకు రావడం తో కోసిన పంటలను ఎండబెట్టడానికి కల్లాలలో అరబోయడం వల్ల తడిసి ముద్దవుతున్న పరిస్థితి నెలకొంది.సోమవారం రోజున మండల కేంద్రంలో ఒక్కసారిగా భారీ వర్షం కురియడం వల్ల అన్నదాతలు పడుతున్న బాధలు వర్ణనాతీతం.కోయని పంటలు పొలాల్లో పడి పోవడం వల్ల ఏరకంగా పంటలు కోయాలో, పడిపోయిన పంట ఏ విధంగా చేతికి వస్తుందో అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం అదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



కొల్చారం మేజర్ న్యూస్. : రైతులను ఆగం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ఖరీఫ్ పంటకు రైతు భరోస ఇవ్వటం లేదని నిరసనగా మెదక్-హైదరాబాద్ రహదారిపై రైతులు. బి ఆర్ ఎస్.నాయకులు రాస్తారోకో చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ ధర్నాలో బీ ఆర్ ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొల్చారం వద్ద రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రైతు భరోసా వెంటనే అమలు చేయాలని కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపుమేరకు కొల్చారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ దిష్టి బొమ్మ దహనం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు కట్టుబడి ఉండాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు మహిళలకు 2500 రూపాయలు ఏమయ్యాయని గుర్తుకు చేశారు కెసిఆర్ పాలనలో రైతు భరోసా సజావుగా సాగేదని కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు అన్యాయం జరుగుతుందని బి ఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఎల్ పి జి గ్యాస్ సబ్సిడీ ఎవరికి పడటం లేదని కల్లబొల్లి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని ఆందోళన చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్. మండల జడ్పిటిసి సంతోష్. మండల యువ నాయకుడు సంతోష్ రావు. మండల సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్. శ్రీనివాస్ రెడ్డి. అరిగేరమేష్ కుమార్. ఏడుపాయల మాజీ డైరెక్టర్ యాద గౌడ్ గౌరీ శంకర్. మాజీ సర్పంచ్ చిట్యాల యాదయ్య. మాజీ సర్పంచ్ రాజా గౌడ్. చెన్నయ్య. అంశం పల్లి మాజీ సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి. నరేందర్ రెడ్డి. బి ఆర్ ఎస్ యువ నాయకులు. నర్సింలు. రవితేజ రెడ్డి. ఆంజనేయులు. రవీందర్. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సృజనాత్మకతను బోధించలేము : నీలకంఠ



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : నిజమైన సృజనాత్మకత లోపల నుంచి వస్తుందని, అది బోధించలేనిదని రెండు జాతీయ, ఐదు నంది అవార్డులను గెలుచుకున్న ప్రఖ్యాత చిత్ర దర్శకుడు నీలకంఠ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్–లో షూటింగ్ నీలకంఠ పేరిట సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో తన అంతర్దృష్టిని పంచుకున్నారు. బహుముఖ ప్రజ్ఞ, వినూత్నమైన కథలు,సినిమాల్లో మార్పులేని తనం ప్రాముఖ్యత లను వివరిస్తూ,ఒక్కొక్కటీ మూడు లేదా నాలుగు కళా ప్రక్రియల కలయికతో నేను విభిన్న రకాల చిత్రాలను చేశాను. ప్రయోగాలు చేస్తూ ఉండండి, అది మీ మనస్సును చురుకుగా,సజీవంగా ఉంచుతుంది. మీరు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని ఉత్పత్తి చేస్తున్నారని నిర్ధారించుకోవడానికి తాజా ఆలోచనలతో విభిన్న మార్గాలను అనుసరించండి అని ఉద్బోధించారు.సినిమాపై తన తొలి ఆసక్తిని గుర్తుచేసుకుంటూ నీలకంఠ, తన ప్రయాణం 13, 14 ఏళ్ల చిన్న ప్రాయంలోనే ప్రారంభమైం దన్నారు. ప్రముఖ దర్శకుడు బాపు దర్శకత్వం వహించిన బుద్ధిమంతుడు చూసిన తర్వాత, కెమెరా వెనుక మాయాజాలం జరిగేలా ఎవరో ఉన్నారని తాను గ్రహించానని చెప్పారు. ఈ ఆవిష్కరణ తనలో సినిమా పట్ల ఉత్సుకత, అభిరుచిని పెంచిందని, విజయవాడలోని లీలామహల్, నవరంగ్ టాకీస్–లు తన నేర్చుకునే దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు. ఫిలిం స్కూల్స్ సినిమాతీసే మెళకువలను బోధిస్తాయే తప్ప సృజనాత్మకతను కాదని స్పష్టీకరించారు. చలన చిత్రాలను గమనించడం, వాటి సూక్ష్మ నైపుణ్యాలను మెచ్చుకోవడం, ఆ పాఠాలను అంతర్గతీకరించడం ద్వారా తనకు సినీ జ్ఞానం, ప్రేరణ వచ్చాయని చెప్పారు. సినీ రచయితగా తన ప్రస్థానం అనుకోకుండా ఆరంభమైందని చెబుతూ, యువ సృజనాత్మకులకు అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని నీలకంఠ సూచించారు. ఊహించని సవాళ్లను స్వీకరించి, తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో పట్టుదలతో ఉండడం వల్లే తనకు జాతీయ అవార్డులు లభించాయన్నారు. నటులు, దర్శకుల పాత్ర గురించి చెబుతూ, ఇద్దరి మధ్య పరస్పర అవగాహన అతి ముఖ్యమని నీలకంఠ స్పష్టీకరించారు.దర్శకుడు నటుడిని నిజంగా అర్థం చేసుకోవడానికి, పాత్రను రూపొందించడానికి మార్గనిర్దేశం చేయాలి. నటుడు దర్శకుడి దృష్టిని పట్టుకోకపోతే, అది వారి ఇష్టం. దాన్ని దర్శకుడు బయటకు తీసుకురావాలి అన్నారు.పాటలను చొప్పించడం కాకుండా, నిజమైన భావోద్వేగంతో కథనాన్ని మెరుగుపరస్తున్నంత కాలం పాటల పట్ల ఆయన మక్కువను ప్రదర్శించారు. చిత్ర నిర్మాణంలో కనులకింపుగా తీసే (విజువలైజేషన్) ప్రభావం గురించి, సరైన లొకేషన్ దర్శకుని దృష్టిని ఎలా ఖచ్చితంగా వ్యక్తపరుస్తుందని అనే దాని గురించి కూడా నీలకంఠ వివరించారు. తాను తీసిన చిత్రాలలో విరోధి తన మదిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ చలన చిత్రాలను అందరికీ చేరువ చేస్తున్న ఓటీటీ వేదికను ఆయన ప్రశంసిస్తూ, మారుతున్న చలనచిత్ర అభిరుచికి అది నిదర్శనమన్నారు. సినిమాలపై విమర్శకులు అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పులేదు కానీ, అది ఫలానా వీక్షకులను ఆకట్టుకోలేకపోయిందంటూ, వారిని ఏ, బీ, సీ కేటగిరీలు వర్గీకరించి చెప్పడం తగదంటూ అసహనం వెలిబుచ్చారు.నేపథ్య సంగీతం సన్నివేశాలను అధిగమించకుండా, సమపాళ్లలో ఉండాలని, అది చిత్రం యొక్క భావోద్వేగ ప్రభావాన్ని మరింత పెంచుతుందని చెప్పారు. బలగం లాంటి కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలలో లోతు, ఔచిత్యం ఉన్నాయని ప్రశంసించారు. నీలకంఠ, ఆయన పనితీరును పరిచయం చేస్తూ నిర్వాహకులు, పరిమాణం కంటే నాణ్యతను విశ్వసించే ఒక అద్భుతమైన చిత్ర దర్శకుడిగా ఆయనను అభివర్ణించారు. షో, మిస్సమ్మతో సహా ఆయన సినిమాలు బలమైన పాత్రలు, అర్థవంతమైన కథలు, వినోదం, ఆత్మపరిశీలన మధ్య సమతుల్యతను సాధించడంలో ఆయన ప్రతిభను ప్రదర్శిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంకట సుబ్బు పేటేటి సమన్వయం చేయగా, డాక్టర్ స్మృ వందన సమర్పణతో ముగిసింది.

## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మూడో
# మహాసభలను జయప్రదం చేయండి
### రొయ్యల కృష్ణమూర్తి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఈ నెల 23వ తేదిన కాప్రాలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి కోరారు. సోమవారం మౌలాలిలోని కార్యాలయం లో సంబంధిత వివరాలను ఆయన వెల్లడించారు. ఈ మహాసభలకు జిల్లాలోని 15 మండలాలకు చెందిన బీసీ సంఘాల ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు ఎన్. బాలమల్లేష్ , బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు హజరవుతా రని తెలిపారు. ఈ సభలో బీసీల సమస్యలపై చర్చించి భవిషత్తు ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన వెంటనే చేపట్టి, పూర్తి చేయాల ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ను తక్షణమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో గత 7, 8 నెలల నుండి అధికా రుల పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లు కుంటు పడ్డాయని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశాలు, ఇతర సమస్యలను ఈ సమా వేశంలో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యా చరణను రూపొందిస్తామన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మండల, గ్రామాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని రొయ్యల కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు

# జలమండలి ఈడీ పర్యటన



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఓ అండ్ ఎం డివిజన్ 5 పరిధిలోని బోట్స్ క్లబ్, భాగ్ లింగంపల్లి ప్రాంతాలకు వెళ్లారు. అక్కడ తాగునీటి సరఫరా, నీటి నాణ్యత, సప్లై లెవల్స్, మురుగు నీటి నిర్వహణ తదితర పనుల్ని పరిశీలించారు. ఈడీ వెంట డైరెక్టర్ ఆపరేషన్స్–1 విజయరావు, జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులున్నారు.

# ఎల్లమ్మ చెరువులో రెండు కోట్ల ప్రజాధనం దుర్వినియోగం : కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు లో రెండు కోట్లు పెట్టి చేపట్టిన సివరేజ్ డైవర్షన్ లైన్ ను బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానికులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రెండు కోట్ల ప్రభుత్వ ధనంతో చేపట్టిన డ్రైనేజ్ లైన్ ప్రాజెక్టు దగ్గర సంబంధిత ఇంజనీర్ కానీ, కాంట్రాక్టర్, జిహెచ్ఎంసి అధికారులు, సివరేజ్ కి సంబంధించిన అధికారులు గాని లేకపోవడం బాధాకరం అన్నారు. ఇంజనీర్ అందుబాటులో ఉండి నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు చేయవలసిన ప్రాజెక్ట్ కూలీలుగా ఉన్న వారే పైప్ లైన్ పనులు ఇంజనీర్ లేకుండా చేయడం దుర్మార్గం అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే తప్ప అభివృద్ధి కార్యక్రమం కాదని అన్నారు. నామమాత్రపు పనులతో సరిపెట్టి అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకునే ప్రజాప్రతినిధులు కూడా ఒక్కసారి ఆలోచన చెయ్యాలి అన్నారు. రెండు కోట్ల ప్రాజెక్టులో ఎవరి వాటా వారు తీసుకుని తూతూ మంత్రంగా స్పష్టత లేని డ్రైనేజ్ లైన్ పనులు చేస్తున్నారు అన్నారు. కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ కు ఇచ్చి పనులు చేపడుతున్నప్పుడు కాంట్రాక్టర్ కు ఎందుకు ప్రాజెక్ట్ అప్పజెప్పాలో సంబంధిత అధికారులు చెప్పాలి అన్నారు. అలాగే ప్రజా ప్రతినిధుల, సంబంధిత అధికారులు ఎల్లమ్మ చెరువును సుందరీకరణ చేసి కబ్జాకు గురైన ప్రాంతాన్నికూడా కాపాడాలి డిమాండ్ చేశారు.

## ఇండస్ట్రీయల్ అసోసియేషన్ గెలుపొందిన ఉపేందర్ రెడ్డి ప్యానెల్‌ను సభ్యుల సన్మానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్; కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని మైక్రో ఇండస్ట్రీయల్ అసోసియేషన్ గీతానగర్ – రావల్ కోల్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా విజయం సాధించిన కల్లు ఉపేందర్ రెడ్డి ప్యానెల్ ను విజయం సాధించారు . ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు , ట్రెజర్ కె సంతోష్ , జె చంద్రపాల్ , రాజిరెడ్డి , రాజు ,సతీష్ , విశ్వనాథ్ , రేణు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంసి 2024 ఆసియాలో డిజిటల్ టెక్నాలజీ ఫోరమ్‌కు 1.75 లక్షల మంది హాజరు

హైదరాబాద్, మేజర్ న్యూస్: 8వ ఎడిషన్ ఆఫ్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024, ఆసియాలోనే అతిపెద్ద టెలికాం, మీడియా టెక్నాలజీ ఫోరమ్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించింది. 4–రోజుల పాటు కొనసాగిన ఫోరమ్కు హాజరైన 1.75 లక్షల మంది పాల్గొన్నారు. ఇప్పటివరకు అతిపెద్ద భాగస్వామ్యాన్ని సాధించడం చాల ప్రాముఖ్యతను ఇచ్చింది. ఏ ఐ డేటా గోప్యతలో గ్లోబల్ స్టాండర్డ్స్ కోసం పిలుపునిచ్చిన గౌరవనీయమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తన ప్రారంభ ప్రసంగంలో ప్రపంచానికి 6జి సాంకేతికతను అభివృద్ధి చేయడానికి భారతదేశం యొక్క అద్భుతమైన అవకాశాన్ని దేశ ప్రజలు అవకాశాలను అంది పుచ్చు కోవాలి ప్రధాని పిలుపు నిచ్చారు.ఐ ఏం సి, ఆసియాలో అతిపెద్ద డిజిటల్ టెక్నాలజీ ఫోరమ్, పరిశ్రమ, ప్రభుత్వం, విద్యావేత్తలు, స్టార్టప్లు, ఇతర కీలక వాటాదారుల కోసం వినూత్న పరిష్కారాలు, సేవలు అత్యాధునిక వినియోగ కేసులను ప్రదర్శించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ వేదికగా మారింది. సాంకేతికత, టెలికాం పర్యావరణ వ్యవస్థ. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024లో 13 మంత్రిత్వ శాఖలు, 29 విద్యాసంస్థలతో పాటు 920 స్టార్టప్లు 123 దేశాల నుండి ప్రాతినిధ్యంతో సహా 310 మంది భాగస్వాములు ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. ఈవెంట్ 750 –ఆధారిత వినియోగ కేసులతో సహా 900 కంటే ఎక్కువ సాంకేతిక వినియోగ సందర్భ దృశ్యాలను కూడా ప్రదర్శించింది మరియు 820 కంటే ఎక్కువ ప్రపంచ భారతీయ స్పీకర్లు పాల్గొన్న 186 కంటే ఎక్కువ సెషన్లను నిర్వహించింది.ఐ ఏం సి 2024 యొక్క నాలుగు రోజులలో, ఫోరమ్ ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్లు అభివృద్ధి మంత్రి జ్యోతిరాదిత్య ఎం సింధియా వంటి ముఖ్య ప్రముఖులను స్వాగతించింది; పీయూష్ గోయల్, వాణిజ్యం పరిశ్రమల మంత్రి; డా. చంద్ర శేఖర్ పెమ్మసాని, రూరల్ డెవలప్మెంట్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి; డా. ఎల్. మురుగన్, సమాచార ప్రసారాల శాఖ మంత్రి; డాక్టర్ నీరజ్ మిట్టల్, టెలికమ్యూనికేషన్స్ విభాగం కార్యదర్శి అనిల్ కుమార్ లహోటి, చైర్మన్, ట్రాయ్, ఎం ఎస్ . డోరీన్ బోగ్డాన్–మార్టిన్, ఐ టి యు సెక్రటరీ జనరల్; ఆకాష్ అంబానీ, రిలయన్స్ జియోఇన్ఫోకం లిమిటెడ్ చైర్మన్; సునీల్ భారతి మిట్టల్, భారతీ ఎయిర్టెల్ వ్యవస్థాపకుడు చైర్మన్; కుమార్ మంగళం బిర్లా, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ తది తర ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి.

# నగరంలో మరో అమ్జద్ హబీబ్ సలోన్స్‌ను ప్రారంభించిన సినీనటి శ్రద్ధ దాస్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్: ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్, అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడైన అమ్జద్ హబీబ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అమ్జద్ హబీబ్ ప్రీమియం సలోన్స్ ఫ్రాంచైజింగ్‌ను హైదరాబాద్ నల్లగండ్ల లో సినీనటి శ్రద్ధ దాస్, వంశీకృష్ణ(మహా న్యూస్ ఎమ్.డి) మరియు జగదీశ్వర్ గౌడ్ (శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్) కలిసి ప్రారంభించారు అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల

## ఏఎపుడు హ్యాపీ ఉండడమే నా గ్లామర్ సీక్రెట్

సుదీర్ఘ చరిత్రతో, మా సలోన్స్ విజయవాడ, మియాపూర్, హైదరాబాద్‌లో ఇప్పుడు నల్లగండ్ల లో ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. హైదరాబాద్ చుట్టుపక్కల వ్యాపార విస్తరణ కోసం ప్రణాళికలు ఉన్నాయన్నారు. అన్ని ప్రధాన నగరాల్లో ఫ్రాంచైజ్ కోసం ఎవ్వరికైనా కావాలంటే ఇస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో తమ బ్రాండ్ తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని హైదరాబాద్‌లో చంచల్‌గూడ జైల్లో ఖైదీలకు ట్రైనింగ్ ఇస్తున్నానని తెలిపారు.మహేష్ బిజినెస్ హెడ్ ఆపరేషన్స్ మరియు నిర్వాహకులు సాయి మాట్లాడుతూ అమ్జద్ హబీబ్ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ %డ% వ్యవస్థాపకుడు, 16 సంవత్సరాల పాటు డా. ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్, చాలా బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ అని బ్రాండ్ మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సలోన్స్ ప్రీమియం క్వాలిటీ ఉత్పత్తులు ఉపయోగించి అసాధారణ హెయిర్ కేర్ సేవలను అందిస్తాయన్నారు. కొత్త అందాల ట్రెండ్స్‌లో ముందంజలో ఉంటాయని చెప్పారు. ఫ్రాంచైజ్ వివరాల కోసం ఈ నెంబర్లలో 970 499 7786, 729 887 8888 సంప్రదించాలని కోరారు.

# అయోడిన్ కలిగిన ఉప్పునే వాడుదాం..! ఆరోగ్యంగా ఉందాం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.వెంకట్





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ బ్యూరో) : ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలి, ఆరోగ్యంగా ఉండాలని, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ అన్నారు. అయోడిన్ ఒక ముఖ్యమైన సూక్ష్మ పోషకము, మన గొంతు భాగంలో ఉన్న థైరాయిడ్ గ్రంధి ఈ అయోడిన్ సూక్ష్మ పోషకాలు ఉపయోగించుకొని థైరాక్సిన్ హార్మోన్ ఉత్పత్తి చేసి మన జీవ ప్రక్రియలు సక్రమంగా నిర్వర్తించుటకు పనిచేస్తుందని,దీని వల్ల శరీర పెరుగుదల,ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ అయోడిన్ లోప నివారణ దినోత్సవ సదస్సులో మాట్లాడుతూ, అయోడిన్ అతి ముఖ్యమైన ఆరోగ్య సూక్ష్మ పోషకమని, దీని లోపంతో గర్భస్రావం,చనిపోయి పుట్టే శిశువులు, అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జు తనము,బుద్ధి మాంధ్యత, గొంతువాపు , పిల్లలు చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేక పోతారని తెలిపారు. ముఖ్యంగా అయోడిన్ లోప రుగ్మతల బారినపడిన స్త్రీలు డాక్టర్ సలహా మేరకు మందులు వాడటం వలన గర్భస్థ దశలో సంభవించబోయే దుష్పరిణామాలు పరిణామాలను అధిగమించవచ్చుని,ఆరోగ్య వంత మైన శిశువులకు జన్మనివ్వవచ్చుని అని చెప్పారు.ప్రజలందరూ అయోడిన్ కలిగిన ఉప్పును వాడాలని, ఆరోగ్యంగా ఉండాలని సదస్సులో వివరించినారు. హైదరాబాదు జిల్లాలోని అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా బస్తీ దవఖానాల ద్వారా ద్వారా ప్రజలందరికీ అయోడిన్ ఉప్పుని వాడునట్లు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరూ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు,ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని పాఠశాలలలో, విద్యార్థి వసతి గృహాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఉప్పును విక్రయించే దుకాణాల లో తనిఖీలు నిర్వహించి ప్రతి నెల 50 ఉప్పు నమూనాలు సేకరించి కేంద్ర ప్రయోగశాలకు పంపుతున్నట్లు తెలిపారు. అయోడిన్ కలిగిన ఉప్పు వాడుట వలన మంచి శారీరక మానసిక ఆరోగ్యం,పెరుగుదల, చురుకుతనం,ఉత్సాహం, మంచి జ్ఞాపకశక్తి కలిగి ఉండటం సంగ్రహణ శక్తి పెరగడం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల, చదువుల్లో వయసుకు తగ్గ ప్రతిభను పిల్లలు చూపుతారని ఈ సదస్సులో సూచించారు.తదనంతరం, అయోడిన్ ఉప్పు వాడకంపై పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి, జిల్లా విస్తరణ, మీడియా అధికారి జక్కుల రాములు, కార్యాలయ పరిపాలనాధికారి సునీల్ కుమార్,డిప్యూటీ డెమోలు నరసింహ, అంజయ్య గౌడ్, గణాంకాధికారి ఒమర్ సాలేహ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవము పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో, వివిధ కార్యాలయాల సముదాయంలోని 158 మంది సిబ్బందికి బిపి, షుగర్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు.

# పటిష్టమైన విద్యా విధానం కోసమే విద్యా కమిషన్. : ప్రొఫెసర్ కోదండరాం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ పిఎల్ ను అభినందించిన ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన విద్యా విధానాన్ని పటిష్టమైన పద్ధతిలో నడిపించడానికి రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పాటు అయిందని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. విద్యా కమిషన్ సభ్యులుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వరరావు నియమితులైన సందర్భంగా ఆయనకు పార్టీ కార్యాలయంలో ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ పి ఎల్ ఎల్ నియమాకంతో విద్యా కమిషన్ కే గౌరవం వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి అయ్యర్ ఎడ్యుకేషన్ వరకు సమూల మార్పులు చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల వారందరికీ సముచిత న్యాయం కల్పించడమే విద్యా కమిషన్ పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన పి.ఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అయ్యర్ ఎడ్యుకేషన్ లో తనకున్న 40 సంవత్సరాల అనుభవాన్ని ఉపయోగించి ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకువస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరి రమేష్, గోపగాని శంకర్రావు , పల్లె వినయ్ గౌడ్,ఆశప్ప , రమేష్ ముదిరాజ్, మహిళ విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, సర్దార్ వినోద్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు సలీం పాషా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, ఆఫీస్ ఇంచార్జ్ హనుమంత రెడ్డి, నగర ఉపాధ్యక్షులు జేపాల్ రెడ్డి, లక్ష్మణ్, నగర నాయకులు రాజు, కాకునూరి సుధాకర్, హనుమంతు గౌడ్ ,ఇస్మాయిల్, రసూల్, పుష్పలీల, రేఖ, తదితరు లు పి.ఎల్ విశ్వేశ్వరరావు సత్కరించి అభినందించారు.

# తమ సంఘానికే ఎరుకల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించాలి

## ఏ.ఐ.వై.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల విజ్ఞప్తి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ :ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి(ఏ.ఐ.వై.హెచ్.పి.ఎస్) సంఘానికి చెందిన వారికే కేటాయించాలని ఏ.ఐ.వై.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా తమ సంఘం గత 27 ఏళ్లుగా జాతి కోసం ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. గత ప్రభుత్వం ఎరుకల కులస్తులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎరుకల తెగ ప్రజల అభివృద్ధికి ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ కు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి,తమ అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య ఫైనాన్స్ కో-ఆపరేటివ్ చైర్మన్ , డైరెక్టర్ల పదవులు అలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితికి ఇస్తేనే గ్రామీణ స్థాయిలోని ఎరుకలకు సైతం న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.బలరాం ఎరుకల, ఎం.రవి ఎరుకల, ఎం.కృష్ణ ఎరుకల, డి.కిషన్ ఎరుకల, ఆర్ భాస్కర్ ఎరుకల తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఈవీ ఛార్జర్ విపణిలోకి సర్వో టెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, భారతదేశంలో అతిపెద్ద ఈవీ ఛార్జర్ తయారీదారు, యుకేలోని ఎన్స్మార్ట్ పవర్ అనే శక్తి నిల్వ సోలార్ రంగంలో ప్రముఖ సంస్థతో కలిసి, యుకే , ఉత్తర అమెరికా వంటి ప్రాంతాల్లో తమ ఈవీ ఛార్జర్ వ్యాపారాన్ని విస్తరించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం వాహన విద్యుదీకరణలో పెరుగుతున్న ఆదరణను ఆసరాగా తీసుకుంటుంది. సర్వోటెక్ యొక్క ఆధునిక ఈవీ ఛార్జింగ్ పరిష్కారాలను ఎన్స్మార్ట్ పవర్ యొక్క శక్తి నిల్వ పంపిణీ నైపుణ్యాలతో సమన్వయం చేస్తూ, ఈ భాగస్వామ్యం వినియోగదారులకు విశ్వసనీయమైన సులభంగా అందుబాటులో ఉండే ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను అందించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ భాగస్వామ్యం హరిత వాహన ప్రయాణాలను ముందుకు తీసుకెళ్లి, పర్యావరణ హితమైన, కార్బన్ తక్కువ వాహనాల పద్ధతులను ప్రోత్సహిస్తుంది. సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ రామన్ భాటియా మాట్లాడుతూ,"ఈ భాగస్వామ్యం అంతర్జాతీయంగా మమ్మల్ని బలోపేతం చేస్తుంది. ప్రపంచ నైపుణ్యాలను స్థానికీకరించడం ద్వారా, విదేశీ వినియోగదారులకు మా పరిష్కారాలను అందించడం మాకు సాధ్యమవుతుంది. ప్రతి ఛార్జింగ్ పాయింట్,వినియోగదారులకు సమర్థ వంతమైన, సులభంగా విని యోగించే ఛార్జింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.ఎన్స్మార్ట్ పవర్ మేనేజింగ్ డైరెక్టర్ డెనిజ్ టేనర్ మాట్లాడుతూ ,సర్వోటెక్‌తో భాగస్వామ్యం కలిగి ఉండటం చాలా ఆనందదాయకం.ఈ భాగస్వామ్యం ఈవీ యజమానులకు ఛార్జింగ్ సమ స్యలను తగ్గించడం లో,అత్యాధునిక సాంకేతికతను తీసుకురావడం లో కీలక పాత్ర పోషిస్తుంది"అన్నారు. ఇటీవల ,సర్వోటెక్, బెంగుళూరు ఎల క్ట్రిసి టీ సప్లై కంపెనీ నుండి 11డిసి ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లను నిర్మించడానికి ఆర్డర్ పొందింది

## పావ్నా ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డు 410 కోట్ల నిధుల సమీకరణకు ఆమోదం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆటోమోటివ్ విడిభాగాల తయారీలో విశ్వసనీయత మరియు నాణ్యతకు పేరెన్నికగన్న పావ్నా ఇండస్ట్రీస్ లిమిటెడ్, రూ. 410.81 కోట్ల రూపాయల నిధుల సమీకరణ ప్రణాళికకు బోర్డు ఆమోదం పొందింది. ఈ నిధులను కన్వర్టిబుల్ వారెంట్ల రూపంలో సమీకరించనున్నారు, వాటాదారులు మరియు నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. ప్రతిపాదిత కేటాయింపుదారుల జాబితాలో ప్రముఖ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్ వి.సి.సి, నెక్సపాక్ట్ లిమిటెడ్ మరియు ఇతరులు ఉన్నారు.పావ్నా ఇండస్ట్రీస్ సంస్థ బోర్డు, కంపెనీ చెల్లించిన ఈక్విటీ మూలధనం/ఓటింగ్ హక్కులలో 49% వరకు ఎఫ్.ఐ.ఐ ల హోల్డింగ్ పరిమితిని పెంచడాన్ని కూడా ఆమోదించింది. ఇది విదేశీ పెట్టుబడిదారులకు మరింత శక్తివంతమైన పాత్రను కల్పించే అవకాశం గా ఉండనుంది.పావ్నా ఇండస్ట్రీస్ విస్తృత శ్రేణి ఆటోమోటివ్ విడిభాగాలను ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, వాణిజ్య వాహనాలు మరియు ఆఫ్-రోడ్ వాహనాలకు సరఫరా చేస్తుంది. సంస్థ దక్షిణాసియా ఆటోమోటివ్ పరిశ్రమలో దశాబ్దాల అనుభవం కలిగిన ప్రఖ్యాత ఓ .ఈ.ఎం లకు కీలక భాగస్వామిగా ఉంది.

# ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు జిల్లాలో గ్రామస్థాయి పర్యటన

**- ఉద్యోగి జీవితానికి ఎంతగానో ఉపయోగం. - జిల్లాలో 08 రోజుల పర్యటకు విచ్చేసిన ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అవగాహన పెంపొందించుకోవడం గురించి జిల్లాకు రావడం జరిగిందని చెప్పారు. జిల్లాలో పాలన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూమెదక్ జిల్లాలో 21 మండలాలు కలవని నాలుగు మున్సిపాలిటీలు కలవని, విద్య వైద్యం, వ్యవసాయం, గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ ఈ శాఖల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారాఆరు గ్యారెంటీల పథకాలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, చెప్పారు జిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని చూడ చక్కని ప్రదేశాలు జిల్లాలో కలవని, 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న చర్చి మెదక్ ఖిలా, పోచారం అవయారణ్యం జింకల పునరుత్పత్తి కేంద్రంచర్చి , ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయం భక్తులు పర్యాటకులు తాకిడితో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రుణమాఫీ రైతులకు ఎంతో భరోసానిచ్చిందని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు తో పాటు ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని దినాలు కల్పించి కూలీలకు వేతనం అందిస్తున్నామన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఉంటారని గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాల అమలు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ద్వారా జిల్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు జీవనం గడుపుతున్నారు అని వివరించారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు, చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో క్షేత్రస్థాయి-ంలో గ్రామాలలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శంకర్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ట్రైనింగ్ కొరకు వచ్చిన 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ

**ఈరోజు వరకు 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభంలి :అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం 497 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం సమీకృత కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు-89 మరియు దొడ్డు ధాన్యం 408 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిందని చెప్పారు. ఈరోజు నాటికి 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం కూడా జరిగింది. ఈ సారి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించటానికి జిల్లాలో మిల్లులు తక్కువగా ఉన్నందున మరియు గత సీజన్లలో తీసుకున్న ధాన్యం సరిఅయిన సమయంలో బియ్యం అప్పగింత పూర్తి చేయలేక పోయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు జరపటం లేదు కాబట్టి జిల్లాలో ధాన్యం నిల్వ చేయటానికి గోదాముల అవసరం ఏర్పడింది. గౌరవ కమిషనర్ సివిల్ సప్లయిస్ తెలంగాణ వారి ఆదేశాల మే-రకు జిల్లాలో ధాన్యం నిల్వ చేయుటకు ఖాళీ ఉన్న గోదాముల ఎంపిక చేయనున్నాము. ఈ గోదాములలో ధాన్యం నిల్వ పూర్తిగా పౌర సరఫరాల సిబ్బంది చే నిర్వహించే అవకాశం ఉన్నందున ధాన్యం నాణ్యతా ప్రమాణాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా లేని ధాన్యం కొనుగోలు చేసి అటు రైతులను మరియు ఇటు అధికార యంత్రాంగాన్ని ఇబ్బంది పెట్టకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ఒకవేళ ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు భావిస్తే అట్టి ధాన్యం లారీలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిప్పి పంపటం జరుగుతుందని వివరించారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా శుభ్రపరిచిన మరియు నాణ్యతా ప్రమాణాల ధాన్యం కొనుగోలు చేయాలి. ఒకవేళ తిప్పి పంపే అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు చేస్తే అట్టి ధాన్యం లారీల రవాణా చార్జీలను కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ నుండి రికవరీ చేయటమే కాకుండా అట్టి సిబ్బంది పై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, చెప్పారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులు తెలియజేసే సూచనలు, ఆదేశాలు తప్పకుండా పాటించాలని అన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కాంటా వేస్తామని ధాన్యం శుభ్రపరచాలని రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలి

**- ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి: - ప్రజావాణిలో 79 దరఖాస్తులు స్వీకరణ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 79 దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యలు -38, పింఛన్లు -02, ఎంప్లాయిమెంట్ -05, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-11, రుణమాఫీ-02 ఇతర సమస్యలు- 21 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నులను సకాలంలో చెల్లించాలి

**మున్సిపల్ కమిషనర్ఆశ్రిత్ కుమార్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :
పన్ను వసూలుకు అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ సోమవారం రోజున ఫీల్డ్ కు వెళ్లడం జరిగింది. ఇంటి నంబర్ 8-2-131/1/1 ఇంటి యొక్క పన్ను 227088 , ఇంటి నంబర్ 8-2-101/12/సి ఇంటి యొక్క పన్ను 104062 పన్ను మొత్తం 3,31,150 రూపాయల పన్ను ఆర్ ఓ శ్రీకాంత్ తో వెళ్లి పన్ను వసూలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి ,నీటి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించటం వలన అపరాధ రుసుము ఉండదన్నారు. వారి వెంట రాజు (బిల్ కలెక్టర్) ఉన్నారు.

# పోలీసుల సేవలు ఎనలేనివి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నీ పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరులని స్మరించుకుంటూ . పోలీసులు తమ విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని విధులు నిర్వహిస్తుంటారు. తమ విధులలో భాగంగా రాత్రంతా మేల్కొని శాంతిభద్రతలను పరిరక్షిస్తారు. ఎండ, చలి, వాన, రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల కోసం నిరంతరం కాపలా ఉంటారు. ఈ క్రమంలో అనేక మంది పోలీసులు వీర మరణం పొందారు. 1959 అక్టోబర్ 21న పంజాబ్ రాష్ట్రానికి చెందిన డీఎస్పీ కరమ్సింగ్ ఆధ్వర్యంలో 21 మందితో కూడిన సిఆర్పిఎఫ్ దళం భారత్-చైనా సరిహద్దులలో గస్తీ తిరుగుతోంది. ఇదే సమయంలో చైనా బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించాయి. మన సిఆర్పిఎఫ్ దళం వారిని దీటుగా ఎదుర్కొంది, ఈ ఘర్షణలో పది మంది భారత జవానులు ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న 'పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలి. వారి త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకొని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు యేటా నివాళు లర్పిస్తారు. నిరంతరం విధి నిర్వహణలో దేశానికి కాపాడేవారు సైనికులు అయితే, అంతర్గత శక్తుల నుంచి ప్రజలను కాపాడి వారి ధన, ప్రాణాలకు భద్రత కల్పించేది పోలీసులు. సామాజిక ఆస్తుల రక్షణ కూడా వారి బాధ్యతే. పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయి. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. సోమవారం రోజు పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళులు అర్పిస్తూ గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తారా సింగ్. ఏఎస్ఐ వాణి. తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులను ఆదేశించిన : సిపి.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుడు ప్రకాష్ సింగ్, కుటుంబ సభ్యుల యొక్క సమస్యలను సోమవారం రోజున సిపి అనురాధ తన కార్యాలయంలో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి కి పోలీస్ కమిషనర్ ఆదేశించారు.